నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
ఆదివారం
27 । జులై,2025

## దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కూటమి నేతలు

**అనంతపురం. జూలై 26 నవభూమి :**నగరంలో కూటమి నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగరంలో రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రటరీ తబ్రేజ్ జన్మదినం సందర్భంగా ఆయన సన్నిహితులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర పాలక సంస్థ నుండి అన్ని అనుమతులు తీసుకుని మైనార్టీ యువజన విభాగం నాయకుని స్నేహితులు ఆప్యాయంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. అన్ని అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూటమి నేతల ఒత్తిడితో కొన్ని తొలగిస్తే పోలీసులు కూడా ప్రొసీడింగ్ కాఫీ చూపించమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారన్నారు.పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని,అందరికి సమ న్యాయం చేయాలని సూచించారు. కిందిస్థాయిలో కొందరు అధికారులు అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్న తీరుపై జిల్లా ఎస్పీ కూడా దృష్టి సారించాలన్నారు.గతంలో ఎందరో నగరంలో ఎమ్మెల్యేలుగా పని చేశారని గతంలో ఎన్నడూ లేని రీతిలో గత 13 నెలలుగా నగరంలో దిగజారుడు రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు..ఫ్లెక్సీలకు కూడా భయపడుతున్నారు అంటే ఎంత అభద్రతా భావంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఉన్నారో గమనించవచ్చునన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో స్వేచ్ఛయుత వాతావరణం నగరంలో ఉండేదని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో బుద్ధిచెపుతారని ఆయన హెచ్చరించారు.మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకురాలు ఖమర్ తాజ్,నాయకులు షకీల్ ,దాదు,ఆధామ్, ఫరూక్,ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



## బిషప్ పొలిమేర జయరావుకు ఘనసన్మానం



**దెందులూరు జులై 26 నవభూమి :** ఏలూరు పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించి 12సంవత్సరాలు, గురుపట్టాభిషేకం జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోస్ట్ రెవరెండ్ ఏలూరు విచారణ గురువు పొలిమేర జయరావు కి గురు పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని ఏలూరు బిషప్ హౌస్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం ఏలూరు బిషప్ పొలిమేర జయరావు ను సెంట్ మైకల్ చర్చి ఫాథర్ దిరిశి న అరోను ఆధ్వర్యంలో నిర్మల గిరి పుణ్యక్షేత్రం నిత్య అన్నదాన ట్రస్ట్ కాంట్రాక్టర్ కళ్లే నాగేశ్వరరావు, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో నిర్మలగిరి పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాథర్ జాన్ పీటర్, ముప్పూరి హరీష్, ఫాదర్ బాలతదితరులు పాల్గొన్నారు.

## చింతమనేని ఆధ్వర్యంలో బిషప్ జయరావుకు ఘనసన్మానం



**దెందులూరు జులై 26 నవభూమి :** జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక విద్యా వైద్యం సేవా కార్యక్రమాలు చేస్తూ దేశంలోనే అత్యున్నత ఆర్ సీ ఎం చర్చ్ ఏలూరు పీఠం తరపున వేలాది కుటుంబాలకు మంచి చేస్తూ చేస్తున్న ఏలూరు బిషప్ పొలిమేర జయరావు ఎంతో అత్యున్నత ఆదర్శవంతులని దెందులూరు ఎమ్మెల్యే చింతామణిని ప్రభాకర్అ న్నారు.ఏలూరు విద్యానగర్లోని బిషప్ హౌస్ లో ఏలూరు క్రైస్తవ పీఠాధిపతి మహా ఘనత వహించిన జయరావు పొలిమేర రావు ఏలూరు పీఠాధిపతిగా 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దుస్సాలువతో బిషప్ ను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొప్పన సూధా, ఫాదర్ పి బాల, పార్టీ నాయకులు ఉన్నారు

## పూర్వ విద్యార్థులు దెందులూరు హైస్కూల్‌కు కుర్చీలు వితరణ




**దెందులూరు జులై 26 నవభూమి :** దెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వడ్లపట్ల విజయకుమార్ కి 1989 1990 సంవత్సరంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు 20 నీల్ కమల్ కుర్చీలను అందజేసినారు. ఈ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదోతరగతి వరకు ఈ పాఠశాలలోనే చదువుకున్నామని,తాము చదువుకున్న పాఠశాలకు, తమ వంతు సహాయం చేయాలన్న ఉద్దేశంతో 1989 90 తరగతి బ్యాచ్ అంతా కలిసి అప్పటి విద్యార్థినీ,విద్యార్థులు, కుర్చీలు కొనడం జరిగిందని అవి ప్రధాన ఉపాధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్ కు అందజేయడం జరిగిందని అలాగే రాబోవు రోజుల్లో పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న పనులను మా సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు సంపంగి సింహాచలం,హాజరే, మామిడి శ్రీనివాసరావు,గుళ్ళపూడి వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ గారపాటి వీర వెంకట నారాయణ, లావణ్య, పాఠశాల పిడి టి బాబురావు, ప్రభుపాల్, జి వెంకట్ పాఠశాల గ్రంథపాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు, టీచర్స్, విద్యార్థులు పాల్గొని కుర్చీలు అందజేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు

## బిఆర్ అండ్ డీ నర్సింగ్ కాలేజీలో విజయ్ దివాస్ కార్యక్రమం

**దెందులూరు జులాయి 26 నవభూమి :** దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లి లో లికార్గిల్ విజయ్ దివాస్‌లి ను నిర్వహించడం జరిగిందని కాలేజీ కరెస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని లిఐ. దివ్యలి మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివాస్ ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన జరుపుకుంటారు ఈ. రోజును భారతదేశ అంతట మరియు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుపుకుంటారు.ఈ కార్గిల్ యుద్ధం లిభారత్ మరియు పాకిస్తాన్‌లి కు మధ్య జరిగింది. ఈ యుద్ధం 1999 సంవత్సరంలో మే మూడవ తారీకు నుండి జులై 26వ తారీకు వరకు జరిగింది. పాకిస్తాన్ పై భారత సైన్యం ఘనవిజయం సాధించింది .భారతదేశంలో ఈ సంఘర్షణలను లిఆపరేషన్ విజయ్‌లి అని కూడా పిలుస్తారు. భారత సాయుధ దళాల సహకారాన్ని స్మరించుకోవడానికి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ యుద్ధంలో 527 మందికిపైగా భారత సైనికులు అమరులయ్యారు .విద్యార్థులు భారత సైనికుల చిత్రపటానికి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ జెండాతోలి ప్రదర్శన ఇచ్చారు.



# భాష్యం ఒడిలో..అమ్మ బడి

- శిలను శిల్పంగా మార్చగలిగేది ఉలి
- పిల్లల్ని ఉన్నతంగా తీర్చగలిగేది తల్లి
- భాష్యం సీ.ఈ.ఓ బెల్లంకొండ అనిల్ కుమార్







**మేసా డేవిడ్, రీజినల్ కోర్డినేటర్**

**ఆదోని, జూలై 26(నవభూమి ప్రతినిధి):** బిడ్డల కోసం అమ్మ, నాన్నలు ఎంతో తాపత్రయపడతారు. ఆ బిడ్డలు కలిగేక వారినెంతో ప్రాణపదంగా చూసుకుంటారు. వారిమీదే ఆశలు పెట్టుకొని జీవిస్తారు. బిడ్డలే జీవితంగా భావిస్తారు. వారితోనే లోకంగా గడుపుతారు. బిడ్డల భవిష్యత్తుని తీర్చిదిద్దాలన్న తాపత్రయంతో రేయింబవళ్లు కష్టపడతారు. బిడ్డల్ని బడిలో వేస్తారు. ఆర్థికస్థితితో నిమిత్తం లేకుండా, వారికి వున్నంతలో ప్రేమతో పిల్లల్ని చదివిస్తారు. బిడ్డల్ని పోషించడం, చదివించడం ఏనాడూ భారంగా భావించరు. బిడ్డల కోసం తల్లితండ్రులు శారీరకంగా, ఆర్థికంగా పడుతున్న కష్టాన్ని భాష్యం చూసింది. నిత్యం బిడ్డల్ని చంకన పెట్టుకొని వస్తున్న తల్లులు, టూ వీలర్స్ మీద తీసుకొస్తున్న తండ్రులు భాష్యం బడి లో కాదు కాదు భాష్యం ఒడిలో దించి వెళుతున్న వారిని చూసి భాష్యం విద్యాసంస్థల సీ.ఈ.ఓ బెల్లంకొండ అనిల్ కుమార్ మనసు కదిలిపోయింది. శిలను శిల్పంగా మార్చగలిగేది ఉలి.. పిల్లల్ని ఉన్నతంగా తీర్చగలిగేది తల్లి.. తండ్రి గదా అనుకున్న బెల్లంకొండ అనిల్ కుమార్ కు మనసులో ఓ ఆలోచన మెదిలింది. అమ్మ, నాన్నలకు కూడా ఒక రోజు బడి పెడితే ఎలా వుంటుంది? మరి వాళ్లకు ఏం పాఠాలు నేర్పించాలి? ఏమీ లేదు.. వాళ్లకు ఆట విడుపుగా ఆట పాట నేర్పాలి. వాళ్లకు ఆటల పోటీలే పరీక్షలు. పాస్ అయిన వారికి పేరెంటింగ్ కేర్ సర్టిఫికెట్స్! అంతే బెల్లంకొండ అనిల్ కుమార్ ఆలోచనను వెనువెంటనే శనివారం భాష్యం బ్రాంచ్ వన్ ప్రిన్సిపాల్ సురేంద్ర బాబు అమలులో పెట్టారు. తల్లి తండ్రుల ఆనందానికి అవధులు లేవు. ముఖ్యంగా అమ్మలందరు ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఆడుతూ.. పడుతూ.. లేస్తూ.. పరుగెడుతున్న తమ అమ్మలను చూసుకొని బిడ్డలు కేరింతలు కొడుతుంటే భాష్యం మైదానం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమిస్తూ లాలిస్తూ సమయానుకూలంగా దండిస్తూ పెంచాలని సూచించారు. బిడ్డలకు తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని తెలిపారు. అటువంటి ప్రత్యక్ష దైవాలకు పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ భార్గవ్ పవన్, హెచ్ఎం శిరీష, పీ.ఈ.టీ శంకర్ ,పవిత్ర, సుధాకర్ పాల్గొని తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహిస్తూ... ప్రోత్సహిస్తూ.. వారిలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికి తీశారు.



### ఆర్టీసీ సేవలలో ప్రజలు సంతృప్తి చెందేలా సౌకర్యాలు

# మెరుగుపరచాలి:కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూలై 26..(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకా నికి సుపరి పాలన అందించే దిశగా ప్రజా సంతృప్తి స్థాయి లను నిత్యం ఐవిఆర్ఎస్ ద్వారా పరిశీలిస్తోందని ఆ దిశగా ఆర్టీసీ సేవలలో ప్రజా సౌకర్యాలు లో సంతృప్తి స్థాయిలను మెరు గుపరచాల్సిన ఆవశ్య కత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్టీసీ అధికారులను ఆదే శించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలోని నాలుగు డిపోల మేనేజర్లతో సమావేశం నిర్వహించి (పబ్లిక్ పాజిటివ్ పెర్సెప్షన్) ప్రజా సౌకర్యాల సంతృప్తి స్థాయిల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణి కుల సౌకర్యార్థం బస్టాండ్ లో బస్సుల రాకపోకల సమ యాల పట్టికలను ప్రదర్శిం చాలని, ప్రయాణికులకు మరుగుదొడ్లు వసతులు పరిపూర్ణంగా కల్పించాలని, ఆర్వో త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని, సమాచార కేంద్రం వద్ద బస్సుల రాక పోకలు రిజర్వేషన్ టిక్కెట్లు బుకింగ్ తదితర పూర్తి సమా చారం ప్రయాణికులకు అం దించాలన్నారు. ప్రయాణి కులకు ఎటువంటి అసౌ కర్యం కలుగకుండా అన్ని దశల యందు సేవలను సక్రమంగా అందించాలని లేనిపక్షంలో ఐవీఆర్ఎస్ ప్రతిస్పందనల ద్వారా నెగిటివ్ ఫీడ్బ్యాక్ ప్రభు త్వానికి వెళుతుందని ప్రభుత్వం వెంటనే దిద్దు బాటు చర్యలకు ఉపక్ర మిస్తుందని అటువంటి పరి%ఖ%స్థితులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా సేవలు గా తీసుకుని వారం వారం సమీక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికుల సుఖవంత మైన ప్రయాణానికి భద్రత కొరకు నిబంధనల మేరకు బస్సులు కండిషన్ను చెక్ చేస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితం గా చేరవేయాలన్నారు. తరచుగా ప్రమాదాలు సంభవించు ప్రాంతాలను వివిధ రకాల తెలుసుకొని అభివృద్ధి గోల్స్ సాధించేందుకు ఇండికేటర్స్ ను రూపొందించి అమలు చేయాలని. డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు కోరిన అవసరాలకు స్పం దించేలా చర్యలు తీసు కోవాలని ప్రయాణికుల సంరక్షణ దృష్ట్యా డ్రైవర్లకు నిర్దేశిత కాలవ్యవధులలో హెల్త్ చెకప్ లు నిర్వహించి సుఖవంతమైన ప్రయాణా నికి మార్గం సుగమం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు అమలా పురం సిహెచ్ ఎస్ ఎన్ మూర్తి, రామచంద్రపురం పి భాస్కరరావు, రావులపాలెం దానమ్మ అసిస్టెంట్ మేనేజ ర్లు జి ఆర్ ఎల్ దేవి ప్రతిమ కుమారి, నారాయణ అప్పా రావు వరహాల బాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఓల్డ్ టౌన్ మార్కెట్‌ను

# పీపీపీ మోడల్‌లో పునర్నిర్మాణం చేస్తాం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యక్రమంలో పాల్గొన్న అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ
- మార్కెట్ విషయంలో వైసీపీ నేతలు హామీ ఇచ్చి మాట తప్పారన్న ఎమ్మెల్యే



**అనంతపురం జూలై 26నవభూమి** అనంతపురం నగరంలోని ఓల్డ్ టౌన్ మార్కెట్ ను పిపిపి మోడల్ లో పునర్నిర్మానం చేయబోతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మార్కెట్ విషయంలో మాట ఇచ్చి తప్పారని ఇప్పుడు ఆ మార్కెట్ ను ఆధునికరించే బాధ్యతలను తీసుకున్నట్లు చెప్పారు. ఆయన ఇవాళ నగరంలోని 12వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు ఎంత మేర అందాయి..నగరంలో అభివృద్ధి పై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో మా ఇంటి వద్దకు ఏ నాయకుడు రాలేదని.. మా సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. తొలిసారి మా ఇంటి వద్దకు వచ్చి పలకరిస్తున్నారంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్ లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పాఠశాలల ప్రారంభం రోజే తల్లికి వందనం పథకాన్ని ఇచ్చారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన అప్పులను చెల్లిస్తూ ఏడాదిలోని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. గతంలో అమరావతితో మూడుముక్కల ఆటాడు కున్నారని విమర్శలు చేశారు. ఇప్పుడు 40 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. 2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అనంతపురం నగరంలో తొలి ఏడాదిలోనే 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు. అక్టోబర్ 2 నాటికి దంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ జనబలం బాబా, 12 వ డివిజన్ నాయకులు మాజీ కార్పొరేటర్ రంగాచారి, కరిముల్లా, బాలా, మల్లి, ప్రభాకర్, మౌల, నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సింగవరం రవి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, పావురాల శేఖర్, డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ నాయుడు, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల భాష, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వద్దే భవాని, బండి కాశీ విశ్వనాథ్, లక్ష్మీ నాయుడమ్మ, చరిత, ఇస్మాయిల్, కంతాదేవి, శ్రీనివాస్ గౌడ్, ఆటో హబ్ దాదు, రమాదేవి, కట్టుబడి బాబాజీ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం






**దెందులూరు జులాయి 26 నవభూమి :** ఏలూరు జిల్లా లింగపాలెం మండలం విస్తృత స్థాయి సమావేశం లింగపాలెం మండల వైసిపి పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యంలో ఈ రోజు లింగపాలెం మండలం రంగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రెడ్డిన శ్రీను ఇంటి వద్ద లింగపాలెం మండల సమావేశం విజయవంతం అవ్వడం జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లింగపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నప్నేని శాంతారావుతో కలిసి వైసిపి చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంబంపాటి విజయరాజు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్య క్రమములో మండల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, సర్పంచ్లు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు %c% కార్యదర్శులు, వివిధ విభాగాల మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ఏలూరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేసి చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి

**దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు**

**జిజ్జువరపు రవి ప్రకాష్ విజ్ఞప్తి**



**దెందులూరు జులై 26 నవభూమి** :ఏలూరు జిల్లా కలెక్టరేట్లో ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఏలూరు జిల్లా అదనపు కలెక్టర్ గౌరవశ్రీవి.విశ్వేశ్వరరావు గారిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ కలిసినారు అనంతరం రవి ప్రకాష్ మాట్లాడుతూ ఏలూరు నగర కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు యొక్క అవినీతిపై ఇతని అవినీతికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై సమగ్రత దర్యాప్తు చేసి చట్టరీత్యచర్యలు తీసుకోవాలని అందులో భాగంగా ముందుగా సాంబశివరావుని విధులనుండి తప్పించి 2024-2025 సంవత్సరం ఇప్పటివరకు ఏలూరు నగరంలోని వివిధ కట్టడాలకు అనుమతించిన ప్లాన్ అప్రూవల్ గల అపార్ట్మెంట్లు వారి వద్ద నుండి ఇల్లు కట్టడాలు వారి నుండి అదేవిధంగా కోర్టు ఆర్డర్లు ఉన్నవారు వద్దనుండి ఎంత మొత్తంలో అవినీతి డిమాండ్ వసూలు చేశాడు మరియు డిమాండ్ చేశాడు అనే విషయమై సాంబశివరావు అవినీతిపై కింద టౌన్ ప్లానింగ్ సిబ్బంది అవినీతిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి గౌరవ కలెక్టర్ గారి ద్వారా వినతి పత్రాన్ని డిఆర్ఓ గారికి ఇవ్వడం జరిగింది అందుకు శ్రీ డి .ఆర్ .వో గారు కలెక్టర్ గారి తో మాట్లాడి విచారణ చేయిస్తామని తెలిపారు

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం, జులై 26 నవభూమి :**65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని నాయక్ నగర్ లో ఉన్న 37వ ప్రభుత్వ చౌక ధరల దుకాణం (ఎఫ్.పి షాపు) పరిధిలో కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రక్రియను ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీలోపు పూర్తిగా చేపట్టాలని ఆదేశించారు. కార్డుదారులకు బియ్యం, చక్కెర సరుకుల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి భాష, వీఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ ఆదివారం 27 , జులై, 2025

# సత్య సాయి జిల్లా ఎస్పీని కలిసిన ఏపిజెఎస్ఏ నాయకులు



**అనంతపురం జూలై 27 నవభూమి :** సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు జిల్లా ఎస్పీ వి రత్నను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రం లోని సాయి ఆరామం లో కలిసి క్రీడ పోటీలు నిర్వహణకు గుర్తుగా మొమెంటు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఓబుళంపల్లి రామకృష్ణ, పుటపర్తి నియోజకవర్గం అధ్యక్షులు చాపిరెడ్డి హరీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు సివిఆర్ సూరి,, ప్రధాన కార్యదర్శి డి. కేశవయ్య, ధర్మవరం నియోజకవర్గం నాయకులు మేడాపురం కేశవ,కనుముక్కల చిరంజీవి ,అనంతశిఖరి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు షేక్షావలి ప్రచార కార్యదర్శి నూర్ భాషా కోశాధికారిఎన్ ఎన్ నరసింహులు కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు గూడా శ్రీనివాసులు గంగాధర్ అంజి షేక్ గౌస్ బాషా,నాగరాజు,మహేష్, అంజి,గూడ శ్రీనివాసులు, షేక్ భాషా,మహేష్,, తదితరులు కలిసిన వారి లో ఉన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉద్యోగులతో కలుపుకొని ఆటవిడుపుగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా అన్ని శాఖల ఉద్యోగులు వృత్తిరీత్యా బిజీబిజీగా గడపడమే కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం క్రీడ పోటీలు నిర్వహించడం మా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో పోలీస్ అధికారులు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్పీ వి. రత్న ని వారు కోరారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించి పోలీస్ శాఖ నుంచి ఖచ్చితంగ క్రీడల్లో పాల్గొంటామని హామీ ఇచ్చారు.

## నిభానపుడిలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**పామర్రు నవభూమి జులై 26:** పామర్రు మండలం నిభానపుడి గ్రామ శివారులలో పేకాట సిబిరంపై శనివారం సిఐ శుభకర్ దాడి చేశారు. దాడిలో 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని లక్ష యాభై మూడు వేల నగదు 11 ద్విచక్ర వాహనాలు రెండు కార్లు స్వాధీనం కేసు నమోదు చేసారు. పామర్రు మండలంలోని పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడి నీభానపూడి గ్రామ ఉమాన్ పోలీస్ సత్యకళ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా తత్పరులకు ఘన సత్కారం



**గుడివాడ నవభూమి జులై 27:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమాజ హితానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన సేవా తత్పరులు దూబ రాజేష్, కుమారి లను గుడివాడ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. వయసులో చిన్నవారైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ధూబ రాజేష్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువత సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దండమూరి సీతారామస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూరి జయలక్ష్మి, పొట్లూరి శేషగిరిరావు, కార్యదర్శులు నందమూరి పద్మజ, కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే శివాలయం గుడి పునః నిర్మాణ పనులు ప్రారంభం

### కమిటీ సభ్యులతో కలిసి గుడిని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ






**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో పునఃనిర్మాణం అవుతున్న శివాలయాన్ని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గారు మాట్లాడుతు అతి త్వరలోనే ప్రభుత్వం, దాతల సహకారం తో నిర్మాణ పనులు చేపడతామని తెలియచేసారు. మళ్ళీ నిర్మాణ పనులు తిరిగి మొదలు పెట్టి త్వరితగతిన నిర్మాణం పూర్తి అయ్యేలే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాము అని అన్నారు. అదే విధంగా ఆసక్తి గల భక్తులు తోచినంత విరాళం అందచేసి పునః నిర్మాణం పనులలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.

## టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.2 కోట్ల విరాళం

**తిరుమల, నవభూమి:-** టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన ట్రినిటీ కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం రూ.2 కోట్లు విరాళంగా అందజేసింది. ఆ సంస్థ ప్రతినిధులు ఈ చెక్కులను ఆలయంలోని రంగనాయక మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.



### పి4 కింద గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా

# ఆర్థిక చేయూతను అందించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** పి4 కింద గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా ఆర్థిక చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4,సూర్య ఘర్,చేనేతల అభివృద్ధి అంశాలపై చీరాల నియోజకవర్గం స్థాయి సమావేశం మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగింది.ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి,చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య కలిసి స్థానిక చేనేత కళాకారులను ఘనంగా సత్కరించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్‌ను చీరాల ఎమ్మెల్యే,చేనేత కార్మికులు కలిసి ఘనంగా సన్మానించారు.చేనేత కళాకారుల నైపుణ్యంతోనే కుప్పడం చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించిందని,అందుకే ఈ అవార్డును చేనేత కళాకారులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.ముందుగా మెప్మా పరిధిలోని 30 డ్వాక్రా సంఘాలకు రూ.6 కోట్లు రుణాలు,వెలుగులోని 40 డ్వాక్రా సంఘాలకు రూ.ఏడు కోట్లు రుణాలను చెక్కుల రూపంలో కలెక్టర్ పంపిణీ చేశారు.పేదరికంలో జన్మించిన అంబేద్కర్‌కు సహాయం అందించడంతోనే ఉన్నత విద్యనభ్యసించాడని,మహనీయుడిగా ఎదిగి,దేశానికి రాజ్యాంగాన్ని రచించారని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.అలాంటి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని మార్గదర్శిలు సహాయం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికీ జీవితంలో తోడు ఉండాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ,పేదరిక నిర్మూలనలో మార్గదర్శకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 విధానంతో నిరుపేదలకు ఏ విధంచేతనైనా సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో చెరుకుపల్లిలోని అత్యంత నిరుపేదలైన 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు.చీరాల నియోజకవర్గంలో 8,405 బంగారు కుటుంబాలు ఉండగా,4,400 కుటుంబాలకు 402మార్గదర్శిలను అనుసంధానించామన్నారు.మిగిలిన నాలుగువేల కుటుంబాలకు మార్గదర్శిలను గుర్తించాలన్నారు.ప్రభుత్వం గుర్తింపు,గౌరవం వారికి కల్పిస్తుందన్నారు.బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఉదార స్వభావంతో సహాయం చేయండి,జీవనోపాధి వృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. చేనేతల ఆర్థిక అభివృద్ధికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు.మానవతా దృక్పథంతో చేనేతలందరికీ ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు.తద్వారా చేనేతల జీవనోపాధి పెరుగుతుందన్నారు.చేనేతలను బ్యాంకులో చుట్టూ తిప్పించుకోరాదన్నారు.పర్యావరణానికి ఎలాంటి నష్టం లేని సౌర విద్యుత్ కొరకు రుణాలు ఇవ్వాలన్నారు.1,695 దరఖాస్తులు రాగా,327 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి ప్రోత్సాహం అందించాలన్నారు.కుప్పడం పట్టు చీరలకు జాతీయ గుర్తింపు,అవార్డు లభించడంతో చేనేత రంగం మరింత అభివృద్ధి కానుందని కలెక్టర్ చెప్పారు.ప్రాచీన కాలం నుండి చీరాలలో నేత వస్త్రాల తయారీ ఉందన్నారు.ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద జాతీయ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కుప్పడం పట్టు చీరలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు.ఈ గుర్తింపును చేనేతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కుప్పడం చీరాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు బాపట్ల,చీరాల,ఓడరేవు, సూర్యలంక బీచ్‌ల వద్ద ఓడీఓపి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు.స్కానర్ ఏర్పాటు ద్వారా చీరాల కుప్పడం చీరల చరిత్ర తెలుసుకునేలా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తామన్నారు.పర్యాటకులను మరింత ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ క్రమంలో చీరాల మండలం దేవంగిపురిలో 26 ఎకరాల విస్తీర్ణంలోని హ్యాండ్లూమ్ పార్క్‌ను హ్యాండ్లూమ్ ఎంఎస్ఎంఏగా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు.చేనేత రంగానికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి రుణాలతో ఆదుకోవాలని చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య తెలిపారు.కుప్పడం చీరలకు జాతీయ అవార్డు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణం అన్నారు.అలాంటి చేనేతల వృత్తికి అవసరమైన రుణాలు విరివిగా అందించాలన్నారు.ఆంక్షలతో రుణాలు ఇవ్వకుండా నేతన్నలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు.చేనేత సొసైటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.తద్వారా మరింత మంది చేనేతలకు మేలు జరిగే





అవకాశం ఉంటుందన్నారు.సూర్య ఘర్ పథకం కింద ఆగస్టు 15వ తేదీలోగా వెయ్యి గృహాలకు సౌర విద్యుత్ అందించాలన్నారు.పి4 విధానంలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్నానని చెప్పారు.అత్యంత నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు ముందుకు రావాలన్నారు.ఉదార స్వభావంతో వారిని ఆదుకోటానికి,మార్గదర్శిల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు.మీ వంతు సాయం అధికారులు అందించాలన్నారు.ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,చీరాల మున్సిపల్ చైర్మన్ ఎం.సాంబశివరావు,డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు,చేనేత జౌళి శాఖ ఏడి రఘునంద,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు జనసేన పార్టీ తరపున రూ 16.000 నగదు,

# నిత్యవసర సరుకులు అందజేత

**బాపట్ల - నవభూమి :** ప్రమాదవశాత్తు పూరి గృహం దగ్ధమైన నిరుపేద గిరిజనులైన నక్కా కోటయ్య,ఉర్లమ్మ దంపతులను ప్రభుత్వంతో పాటుగా స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ కోరారు.సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళని నమ్మి వారికి సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చి డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు జనసైనికులు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విన్నకోట సురేష్ తెలిపారు.గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో శుక్రవారం ప్రమాదవశాత్తు నక్క కోటయ్య,ఉర్లమ్మ దంపతుల పూరి గృహం దగ్ధమైంది.జనసేన కార్యకర్తలు తెలిపిన సమాచారం మేరకు జనసేన నాయకులు విన్నకోట సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని దద్దమైన గృహాన్ని పరిశీలించి బాధితులైన కోటయ్య ఉర్లమ్మకు జనసేన పార్టీ తరుపున రూ.16 వేల నగదు,మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్వు,పంటపాత్రలు,బియ్యం,నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు,మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధితులను జనసేన నాయకులు విన్నకోట సురేష్ గరిగంటి సుదీర్‌ల ఆర్థిక సహకారంతో చేయూత అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర,జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి దయాసాగర్,కారుమూరి ఆంజనేష్,గరిగంటి శ్రీనివాస్ రావు,రాంబాబు,





తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు ఇనగంటి సునీత,సూరినేని రాజేష్,గుర్రాల రామారావు, జనసేన,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్వాధీనం



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారైన .జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి శనివారం ఉదయం నుండి వ్యాపార సంస్థలు పై, బార్ అండ్ రెస్టారెంట్ లపై, ఫ్యాన్సీ హోల్ సేల్ ప్లాస్టిక్ దుకాణాలపై మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి సూచనల మేరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాయల్ క్వీన్ బార్ అండ్ రెస్టారెంట్ సందులో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ వారి గోడౌన్ లో భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల లో సుమారు 3 టన్నుల ప్లాస్టిక్, సుమారు 2 లక్షల రూపాయల విలువగల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని గుంటూరులోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై హోల్ సేల్ దుకాణదారులకు, వ్యాపార సంస్థల యజమానులకు , పట్టణ ప్రజలకు, అవగాహన కల్పిస్తున్నప్పటికీ దుకాణదారులకు, వ్యాపార సంస్థల యజమానులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. శనివారం ఒక్క దుకాణంలోని భారీ స్థాయిలో నిలవలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్థాలను గురించి ఎన్నోసార్లు అవగాహన కార్యక్రమాల ద్వారా బహిరంగ సభల ద్వారా సోషల్ మీడియా ద్వారా , ప్రసార సాధనాల ద్వారా ప్రచారం చేసామన్నారు భవిష్యత్ తరాల్లో దానివల్ల కలిగే తన సంభవాలను గూర్చి తెలియజేశామన్నారు అయినను నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. భవిష్యత్తరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా దాని నిషేధం లో అందరం చేయి చేయి కలిపి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం దిశగా అడుగులు వేద్దాం అన్నారు. ఇదేవిధంగా మరొకమారు తనిఖీలు చేసి దుకాణాలలో నిల్వలు ఉన్న ఎడల దుకాణాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులకు కూడాను వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీలు చేసిన వారిలో శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ , సి.హెచ్ కరుణ , పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉన్నారు.

### భారతీయులకు కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు,

# కార్గిల్ వీరులకు నివాళులు

**బాపట్ల -నవభూమి :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర బాపట్ల మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్గిల్ విజయోత్సవ వేడుకలలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పాల్గొని భారతీయులు అందరికీ కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు తెలియజేసి,కార్గిల్ అమర వీరులకు ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ 1999 వ సంవత్సరంలో పాకిస్తాన్ ఆర్మీ దుర్మార్గంగా ఆక్రమించుకున్న భారతదేశ భూభాగాన్ని వీరోచితంగా పోరాడి వందల మంది సైనికులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి,వేల మంది పాకిస్తానీయులను మట్టుబెట్టి కార్గిల్ కొండ ప్రాంతంలోని మన భూభాగాన్ని తిరిగి కైవసం చేసుకున్న రోజును (26 జులై 1999) దేశ వ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటారు అని తెలియజేశారు.కార్గిల్ అమర వీరులకు ఘనమైన నివాళులు,జోహార్లు అర్పించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన బాపట్ల జిల్లా చందోలు గ్రామానికి చెందిన మొహమ్మద్ హాజీ బాషా, నిజాంపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలిల చిత్ర పటాలకు పూలమాలలతో ప్రత్యేకమైన నివాళులు అర్పించారు.బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో వార్ మెమోరియల్‌కు,మాజీ సైనికుల ఆఫీసు కోసం కొంత భూమిని కేటాయించాలి అని కోరారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులను వారి కుటుంబ సభ్యులను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి చెప్పారు.అనంతరం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి,మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఎపీజె అబ్దుల్ కలాం విగ్రహం వరకు కార్గిల్ విజయ్ దినోత్సవ ర్యాలీ నిర్వహించి స్వర్గీయ అబ్దుల్ కలాం విగ్రహానికి కూడా పూలమాలలతో నివాళులు అర్పించి కార్గిల్ విజయోత్సవ ర్యాలీని ముగించారు.కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు,జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీ పీతా సారధి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి,జిల్లా కోశాధికారి షేక్ నిజాముద్దీన్,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు,సీనియర్ మాజీ సైనికులు ఏమినేని తిరుపతి రావు,తోట దుర్గా రావు,వల్లూరి భావన్నారాయణ, కె.ఆంజనేయులు,పి రాధాకృష్ణ మూర్తి,డి.వెంకటేశ్వర్లు,రుక్మధర రావు,వెంకట కృష్ణా రెడ్డి,ఎల్.వి నరసింహారావు,బోలగాని శ్రీనివాసరావు,బసివి రెడ్డి,మునిపల్లె శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్,గిరి,పర్వతరెడ్డి రామాంజనేయులు మొదలగు మాజీ సైనికులు,బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు,సీనియర్ బీజేపీ నాయకులు బాబు నాగేంద్ర,కరిముల్లా,తిలక్,నారాయణ,పేరి రెడ్డి,బిఎస్పీ ఇంచార్జి గుదే రాజారావు తదితురులు పాల్గొన్నారు.






## మామిడి రైతుకు నష్టాలు

**చంద్రగిరి, నవభూమి:-** మామిడికి ఈ ఏడాది గిట్టుబాటు ధరల్లేక రైతులు నష్టపోయారు. రేటు మాట అటుంచితే.. ఫ్యాక్టరీలకు తోతాపురి కాయలు తోలేందుకూ ఇబ్బంది పడ్డారు. ట్రాక్టర్లలో కాయలు లోడ్ చేసి.. పల్ప్ ఫ్యాక్టరీల వద్ద రోజుల తరబడి నిరీక్షిస్తూ, మరోవైపు కుళ్లిపోతున్న కాయలు చూసి ఆవేదన చెందారు. ఈ క్రమంలో పలువురు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెడుతున్నారు. గతంలో అన్ని పంటలలో రారాజుగా మామిడి ఉండేది. కొన్నేళ్ల క్రితం మామిడి పంటల ద్వారా అధిక దిగుబడితో రైతులను ఆర్థిక పురోగతిని పెంచింది. ఇక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మామిడి పంటను ప్రోత్సహించాయి. ఇలా జిల్లాలో మామిడి సాగు పెరిగింది. గత కొన్నేళ్లుగా మామిడిలో లాభాలు అంతగా రాలేదు. వచ్చే సంవత్సరమైనా లాభాలు రాకపోతాయా అంటూ .. ఎప్పటికప్పుడు ఎదురు చూస్తూ వచ్చారు. అయితే, ఈ ఏడాది తోతాపురి పంట దిగుబడి గణనీయంగా పెరిగింది. దీంతో పంట విక్రయించలేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం గిట్టుబాటు ధర కూడా లేక చాలామంది అప్పుల పాలయ్యారు. ఈ క్రమంలో మామిడి పంటపై ఆశలు వదులుకున్నారు. ఎన్నో ఏళ్లుగా మామిడి చెట్లను కాపాడుకొంటూ వస్తున్న రైతుల్లో.. పలువురు ఇప్పుడు చెట్లను నరికేస్తున్నారు. చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లెకు చెందిన ధనంయజయ నాయుడికి ఏడు ఎకరాలు మామిడి చెట్లున్నాయి.

## సైనికుల త్యాగాలు వృధా కావు..మై భారత్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం




**అనంతపురం జూలై 26 నవభూమి :**భారత ప్రభుత్వం,యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ అనంతపురం మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్. వి. డిగ్రీ కళాశాల నందు కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకుని యువత కు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ డా. ప్రసాద్ మరియు రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కే. జయ మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సైనికుల యొక్క త్యాగాలు వృధా కావు అని పేర్కొన్నారు. అనునిత్యం దేశ సరిహద్దులో ప్రాణాలకు తెగించి మనల్ని కాపాడుతున్నారు. అని పేర్కొన్నారు . అలాగే 1999 జులై 26 వ తేదీన కాశ్మీర్ లోని కార్గిల్ అనే గ్రామం లో పాకిస్థాన్ సైనికులతో వీరోచితంగా పోరాడి. ఎంతో మంది సైనికులు ప్రాణాలను త్యాగం చేసి మనకు విజయాన్ని తెచ్చి పెట్టారు దాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జూలై 26 ను కేంద్ర ప్రభుత్వం కార్గిల్ విజయ దివస్ గా జరుపుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు .అలాగే వ్యాస రచన పోటీలలో గెలుపొందిన యువతకి కేంద్ర ప్రభుత్వం చే ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపిక ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు వంశీ మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

## నీటితో గుంటి రంగస్వామి వారికి జలాభిషేకం





**ఎమ్మిగనూరు జులై 26 (నవభూమి):** ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం కాలనిలో ప్రతి ఏటా శ్రావణమాసం వచ్చే మొదటి శనివారం కు ముందు శుక్రవారం అర్ధరాత్రి వెంకపురం కాలనీ నుండి సుమారు వేయి మంది కత్తులు, కర్రలు, వ్యవసాయ పనిముట్లు పట్టుకొని యుద్ధ వాతావరణం తలపించేలా అరుపులు కేకలు వేస్తూ పరుగులు పెడతారు భక్తులు.60 కిమీ మేర ఇలా సందడి చేస్తూ,కాలినడకన వెళ్లి నాగులాదిన్నె దగ్గర ప్రవహిస్తున్న తుంగభద్ర నదికి వెళ్లి నీటి జలాన్ని సేకరిస్తారు.ఆ నీటిని తెచ్చి వెంకటాపురం కాలనిలోని గుంటిరంగా స్వామికి జలాభిషేకం నిర్వహిస్తారు. స్వామిని అభిషేహించక పూలతో అలంకరించిన ఆయుధాలను చేతపట్టి అరుపులు కేకలు వేస్తూ గోవింద నామస్మరణలు చేస్తూ గుడి చుట్టూ తిరుగుతూ ఇలా ఐదు సార్లు ప్రదక్షణలుచేస్తారు.ఆలా నది జలాలతో తిరిగితే గుడిలో కొలువై ఉన్న స్వామినే ఇలా గుడి చుట్టూ తిరుగుతాడని భక్తులు విశ్వసిస్తారు.ఆ సమయంలో శారీరక, మానసిక, బాధతో ఇబ్బంది పడేవారు గుడి చుట్టూ పడుకుంటారు.ఆలా పడుకున్న వారిపై నుండి నది జలాలు తెచ్చిన వారు దాటుకుంటూ వెళ్తున్న సమయంలో వారి కాలి దూళి తగిలి, తమ మీద నుండి వెళితే వ్యాధులు నయం అవుతాయని వారి నమ్మకం.ఆయుధాలు పట్టుకొని ఇలా పరుగులు తీస్తే నిజంగా వానలు కురిసి పంటలు బాగా పండుతాయని అక్కడి వారి నమ్మకం.తరతరాలుగా వస్తున్నా ఈ ఆచారాన్ని ఇప్పటికి అక్కడి ప్రజలు కొనసాగిస్తూనే ఉన్నారు.ఈ కార్యక్రమం ను చూడటానికి చుట్టుపక్కల గ్రామాలు వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

## అభివృద్ధి అంటేనే చంద్రబాబు



**ఏలూరు నవభూమి:–** అభివృద్ధి పేరు చెబితేనే రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు గుర్తుకొస్తారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఏలూ రులో శుక్రవారం సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతి?థిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో తొలిఅడుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో 20 వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సుస్థిర పాలనే ధ్యేయంగా సీఎం పని చేస్తున్నారన్నారు. మేయర్ నూర్జహాన్ ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి అందజేశారు. ఒక మహిళకు వ్యాపారం నిమిత్తం ఎమ్మెల్యే సొంతఖర్చులతో తోపుడు బండిని అందజేశారు. ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, పార్టీ పరిశీలకుడు వల్లి, ఏపీ మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసారథి, డిప్యూటీ మేయర్ దుర్గాభవాని, నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగిపై వెంకటగిరి ఎమ్మెల్యే ఫైర్

**తిరుమల, నవభూమి:–** తిరుమల శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ టీటీడీ ఉద్యోగిపై విరుచుకుపడ్డారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని మహద్వారం గుండా ఎమ్మెల్యే వెలుపలకు వచ్చారు. ఆయన వెనుక ఉన్న అనుచరులను అదే దారిలో బయటకు పంపేందుకు గేటు వద్ద విధుల్లోవున్న ఉద్యోగి నిరాకరించారు. తాను ఎమ్మెల్యేనని రామకృష్ణ చెప్పినప్పటికీ గేటు తీయలేదు. పుష్కరిణి వైపు ఉన్న మార్గం ద్వారా బయటకు వెళ్లాలని ఆ ఉద్యోగి సూచించారు. దీంతో ఎమ్మెల్యేకి, ఉద్యోగికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో ఆలయ అధికారులు జోక్యం చేసుకుని గేటు తెరిపించి వెలుపలకు పంపారు.



### కార్గిల్ విజయ్ దివస్‌లో భాగంగా మాజీ సైనికులను సన్మానించి
## గౌరవించిన బీజేపీ బాపట్ల జిల్లా శాఖకి ధన్యవాదాలు

**బాపట్ల – నవభూమి :** కార్గిల్ విజయ్ దినోత్సవంలో భాగంగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులను సన్మానించి గౌరవించుకొనే ఒక మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ బాపట్లలో కూడా మాజీ సైనికులను సన్మానించిన బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు బంగారు బాబుకి, బాపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణకి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న 20 మంది మాజీ సైనికులను దుశ్శాలువాలతో సన్మానించినట్లు తెలిపారు.బంగారు బాబు మాట్లాడుతూ విపత్కర వాతావరణాలలో కూడా దేశ రక్షణ కోసం శత్రువుల తూటాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పిస్తూ భారతీయులకు రక్షణగా నిలుస్తున్న సైనికులను సన్మానించి గౌరవించుకోవటం మా బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.సైనికులకు గౌరవ వందనాలు చేయటంలో కుల,మతాలకు అతీతంగా బీజేపీ ముందు ఉంటుంది అని బంగారు బాబు తెలియజేశారు.బిజెపి పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ మాట్లాడుతూ సైనికులను గౌరవించుకోవటం మా బాధ్యతగానే కాకుండా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్రా రామకృష్ణ,కె.వెంకటేశ్వర్లు,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు,జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీ పీటా సారధి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద పాల్గొన్నారు.






### స్వల్ప వ్యవధిలోనే దొంగతనం కేసును ఛేదించిన
## బాపట్ల రూరల్ సర్కిల్ పోలీసులు

◆ అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ◆ వివరాలు వెల్లడించిన బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు

**బాపట్ల – నవభూమి :** సంచలనం రేకెత్తించిన దొంగతనం కేసును కర్లపాలెం పోలీసులు చాకచక్యంగా చేదించారు.మండలంలోని దమ్మనవారిపాలెంలోని బంగారు,వెండి ఆభరణాల చోరీ నిందితులను బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ,కర్లపాలెం ఎస్సై రవీంద్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలను అరెస్టు చేసి దర్యాప్తు చేసి తమ సిబ్బందితో కలసి చోరీ సొత్తు రికవరీ చేసి నిందితులను అరెస్ట్ చేశారని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు.శనివారం కర్లపాలెం పోలీస్ స్టేషన్లో సీఐ హరికృష్ణ ఎస్సై రవీంద్రలతో కలసి డీఎస్పీ రామాంజనేయులు ప్రెస్మీట్ ఏర్పాటు చేశారు.దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న నగలను ప్రెస్మీట్లో ప్రదర్శనగా ఉంచారు.ఈసందర్భంగా డీఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు పెదవెంకటరెడ్డి ఈనెల 17వ తేదీన పాండిచ్చేరిలో ఉన్న తమ కూతురు వద్దకు ఇంటికి తాళాలు వేసి కుటుంబంతో కలసి వెళ్ళాడని తెలిపారు.21వ తేదీన పెద వెంకటరెడ్డి ఇంటి వెనుక తలుపులు తెరిచి ఉండటం ఆయన తమ్ముడు గమనించి వెంకటరెడ్డికి సమాచారం ఇవ్వటంతో 22వ తేదీన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు స్వగ్రామంలోని గృహానికి వచ్చి చూడగా బీరువ తెరిచి ఉండటం లాకరులోని బంగారు,వెండి ఆభరణాలు,నగదు లేకపోవటంతో చోరీ జరిగినట్లు గుర్తించి కర్లపాలెం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడని డీఎస్పీ తెలిపారు.చోరీకి సంబందించి బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ,ఎస్సై రవీంద్ర కేసు దర్యాప్తు చేస్తూ సాంకేతిక ఆధారాల ద్వారా పాత నేరస్తులే చోరీకి పాల్పడ్డారని గుర్తించారు.నిందితులు బాపట్ల మార్కెట్ యార్డ్ సమీపంలో సంచరిస్తుండగా సీఐ ఆధ్వర్యంలో పోలీసులు వారిని అరెస్ట్ చేశారని తెలిపారు.నిందితులు రాజమండ్రి జిల్లా కొల్లమూరు గ్రామానికి చెందిన జనదివ్యశేఖర్,బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెంకు చెందిన మరుప్రోలు నాగేంద్రరెడ్డి,రాజమండ్రి పురంపుల్లతి వీధికి చెందిన లంక హర్షవర్ధనను అరెస్ట్ చేసి సొత్తు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.నలుగురు వ్యక్తులు చోరీకి పాల్పడగా ముగ్గురిని అరెస్ట్ చేశామని మరోవ్యక్తి పరారీలో ఉన్నాడని డీఎస్పీ తెలిపారు.చోరీకి పాల్పడిన వ్యక్తులు పాతనేరస్తులని జైలులో వీరికున్న పరిచయాల మేరకు బయటకు వచ్చిన తరువాత కలసి చోరీలకు పాల్పడుతున్నారని చెప్పారు.చోరీ సొత్తు 100శాతం రికవరీ చేశామన్నారు.రికవరీ చేసిన వస్తువులలో నల్లపూసల గొలుసు,బ్రాస్లెట్,ఉంగరం,జత బేబీ బంగారు గాజులు,బంగారు నక్లెస్,పెద్దగాజులు జత,తెలటి రంగు ఉంగరం,సాదా ఉంగరం ఉన్నాయి.చోరీ కేసును త్వరగా చేధించిన సీఐ హరికృష్ణ,ఎస్సై రవీంద్ర,సిబ్బందిని ఎస్పీ తుషార్ డూడీ అభినందించారని సిబ్బందికి వ్యక్తిగత రివార్డులు ఇప్పించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.



### లైసెన్సు ఉన్న దుకాణాలలోనే మద్యం
## విక్రయాలు సాగించాలి:కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం జూలై 26:(నవభూమి ప్రతినిధి )**ప్రభుత్వం నిర్దేశించిన లైసెన్సులు జారీ చేసి న మద్యం దుకాణాలు ద్వారానే మ ద్యం విక్రయాలు నిర్వహిం చాలని, బెల్టు షాపులకు ఏ విధమైన ఆస్కారం లేకుండా ఎక్సైజ్ సిబ్బంది పటిష్ట పర్య వేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు.. శనివారం స్థానిక . కలెక్టర్ కార్యాలయం నందు ఎక్సైజ్ శాఖ సూపర్ అంటే సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్లతో సమా వేశం నిర్వహించి జిల్లాలో మద్యం విక్రయాల పై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో ఉన్న ఆరు సర్కిల్లో 146 మద్యం షాపులు పది బార్లు ఒక టూరి జం రెస్టారెంట్ బార్ ఉన్నాయ న్నారు. సమయపాలన పాటించడంతోపాటు అక్రమ మద్యం కల్తీ మద్యం విక్రయాలు రవాణాలు జర గకుండా నిరోధించాలన్నారు. మాదక ద్రవ్యాలు ఆల్క హాల్ కలిగి న మందులకు సంబంధిం చిన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాల న్నారు అక్రమ మద్యం ఉత్పత్తి, రవా ణాను నిరోధించి, అక్రమ మాదక ద్రవ్యాల రవాణాను పూర్తిగా అరికట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం నాటు సారా తయారీ దారులపై ప్రత్యేక దృష్టి సారించి నియం త్రణ చర్యలను బలోపేతం చేయా లని షాపు వద్ద కొనుగోలు చేసి నేరుగా తీసుకుని చర్యలు తీసు కోవాలని చుట్టుపక్కల ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యం కలగ కుండా చూడా లని మద్యం అమ్మకాలకు అవసరమైన లైసెన్సులను జారీ చేస్తూ మద్యం దుకాణాలు లైసెన్సు షరతులను నిబంధనలను పాటిస్తున్నాయో లేదో తరచుగా తనిఖీలు చేప ట్టాలని మద్యం అమ్మకాల ద్వారా వచ్చే పన్నులను వసూ లు చేస్తూకల్తీమద్యం, అక్రమ మద్యం రవాణా అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు మద్యం అమ్మకాల సమయాలు, ధరలు, విక్రయ పద్ధతులు వంటి వాటిని పర్యవేక్షిం చాలని ప్రభుత్వం నిర్ణయించిన. %వీౌా% ధరలకు మించి అమ్మకుండా చూడా లని దేవాలయాలు, పాఠశాల లు, ఆసుపత్రులు వంటి ప్రాంతాలకు దగ్గరలో మద్యం దుకాణా లు ఉండకూడదనే నిబం ధనలు తప్పనిసరిగా పాటించా లని. విజిలెన్స్ అండ్ స్క్వాడ్ తని ఖీలు నిర్వహిస్తూ నిబంధ నలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలన్నారుఈ కార్యక్ర మంలో ఆరుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఒక స్క్వాడ్ ఇన్స్పెక్ట ర్ ఎస్సైలు పాల్గొన్నారు.




## పోస్టల్‌లో ఇంటిదొంగలు

**ఇచ్ఛాపురం, నవభూమి:–** ఇచ్ఛాపురం పోస్టల్ కార్యాలయంలో జరిగిన భారీ కుంభకోణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కార్యాలయంలో 33 మంది ఖాతాదారులకు సంబంధించిన కిసాన్ వికాస్ పత్రాలు (కేవీపీ) బాండ్లు నగదు రూ.2.86 కోట్లు ఆన్‌లైన్ మోసం ద్వారా గల్లంతైంది. ఇందులో కార్యాలయ సిబ్బంది పాత్ర ఉన్నట్టు అధికారుల విచారణలో తేలడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు సోంపేట, పలాస పోస్టల్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్, శ్రీకాకుళం పోస్టల్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కమల్‌హాసన్ శుక్రవారం ఇచ్ఛాపురంలో పోస్టల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఏజెంట్లను, ఖాతాదారులను పిలిచి బాండ్లు విషయమై ఆరా తీశారు. ఖాతాదారులు లబోదిబోమంటూ తమగోడు వెళ్లగక్కారు. పిల్లల వివాహాల కోసం భద్రతగా ఉంటుందని, పోస్టల్‌లో డబ్బులు దాచుకుంటే.. చివరికి మోసపోయామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురంలోని ముత్యాలమ్మపేటకు చెందిన ఇసురు బాలరాజు రూ.15లక్షలు, దుర్గాశి గంగమ్మ రూ.5లక్షలు, ధర్మపురానికి చెందిన పైల దేవమ్మ రూ.6లక్షలు, దుర్గాశి నాగమ్మ రూ.8లక్షలు, బీఎం శరణ్య మాధురి రూ.5లక్షలు ఇలా పలువురు కిసాన్ వికాస్ పత్రం ద్వారా నగదు డిపాజిట్లు చేశామని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో సోంపేట, పలాస పోస్టల్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'ఇచ్ఛాపురం పోస్టల్ కార్యాలయంలో స్కాం జరుగుతోందని ఈ నెల 7న పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్ ('మీ–కోసం') కార్యక్రమం ద్వారా ఓ బాధితుడు అనే పేరు మీద ఒక ఫిర్యాదు అందింది. ఇచ్ఛాపురంలో కేవీపీ(కిసాన్ వికాస్ పత్రం), టర్మ్ డిపాజిట్ ఖాతాలపైన అధిక మొత్తంలో లావాదేవీలు జరిగాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మళ్లీ రెండు రోజుల తర్వాత అదే బాధితుడు ఏరోజు ఎంత లావాదేవీలు జరిగాయో.. వాటితోపాటు కొంతమంది పేర్లు కూడా ప్రస్తావించి మరోసారి ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారణ చేయగా ఆన్‌లైన్ ద్వారా అవకతవకలు జరిగినట్టు వెలుగులోకి వచ్చింది. మా వార్షిక తనిఖీల్లో కూడా బయటపడకుండా టెక్నాలజీతో ఈ స్కాం జరిగినట్టు గుర్తించాం. దీనికి బాధ్యులుగా ఇచ్ఛాపురం పోస్టాఫీసులో ముగ్గురిని, నౌపడ, మాణిక్యం పురంలో ఒకొక్కరిని మొత్తం మొత్తం ఐదుగురి సిబ్బందిని సస్పెండ్ చేశారు. మరో 9మంది అనుమానితులను గుర్తించి దర్యాప్తు చేస్తున్నాం. కార్యాలయం పాస్‌వర్డ్, యూజర్ నెంబరు, తెలిసినవారు బయట వ్యక్తులతో కుమ్మకై డబ్బులు తీస్తున్నట్లు మెసేజ్‌లు రాకుండా జాగ్రత్త పడ్డారు. పోస్టల్‌లో డిపాజిట్ చేసినట్లు ఆధారాలు ఉన్న లబ్ధిదారులందరికీ ప్రతీ రూపాయి అందుతుంది.

## భార్యపై అనుమానంతో ఫీల్డ్ అసిస్టెంట్ ఇంటికి నిప్పు



**రేణిగుంట నవభూమి:–**భార్యపై అనుమానంతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను హత్య చేయాలని భావించాడు. బంధువులతో కలిసి గురువారం తెల్లవారుజామున దొడ్లమిట్టలోని అతడి ఇంటికి నిప్పు పెట్టారు. ఇంట్లో ఉన్న నవీన్ అప్రమత్తం కావడంతో బయటపడ్డారు. సీఐ జయచంద్ర తెలిపిన ప్రకారం.. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్టలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద స్థానికంగా 200 మంది కూలీలు పని చేస్తున్నారు. వీరిలో ఒక మహిళతో నవీన్‌కు వివాహేతర సంబంధం ఉందని ఆమె భర్తకు అనుమానం. దీంతో అతడు నవీన్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 2 గంటలకు తన అన్న, అక్కతో కలిసి ఆ మహిళ భర్త రామాంజనేయులు.. నవీన్‌ను సజీవంగా దహనం చేసేందుకు అతడి ఇంటి చుట్టూ పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఇంటికి మంటలు అంటుకోవడంతో నిద్రలో ఉన్న నవీన్ తేరుకొని బయటకు వచ్చి కేకలు వేయడంతో స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఏసీ, ఇంట్లోని ముఖ్యమైన పరికరాలు కాలిపోగా, 70 శాతం ఇల్లు దగ్ధమైందని సీఐ తెలిపారు. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు రామాంజనేయులు, ఆదినారాయణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వాలిడేషన్ చట్టాన్ని రద్దుచేయాలి




**రాజమహేంద్రవరం నవభూమి:–**వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేసి అందరికీ ఒకేలా పే కమిషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల అసో సియేషన్ నిరసన నిర్వహించింది. రాజమహేంద్రవరం పుష్కరాల రేవు వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ ఆఫ్ సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) రూల్స్ ప్రిన్సిపుల్స్ ఫర్ ఎక్స్‌పన్డీచర్ ఆఫ్ పెన్షన్స్ పేరుతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 309ను అనుసరించి 2023లో కొన్ని మార్పు లను చేస్తూ 2025లో పార్లమెంట్‌లో ఆమోదించారని దీని వల్ల పెన్షనర్లు కమిషన్ అమలుకు ముందు రిటైరైన వాళ్లు, అమలు తర్వాత రిటైరైన వాళ్లు అని విభజింపబడ్డారని తెలిపారు. ఫలితంగా పే కమిషన్‌కు ముందు రిటైరైన ఉద్యోగులకు గతంలో మాదిరిగా పెన్షన్ రివిజన్ అడిగే హక్కు కోల్పోతారని, పాత పెన్షన్ మీదే శేషజీవితం గడపాల్సి వస్తుందన్నారు. ఎప్పటికీ వారి పెన్షన్‌లో డీఏలు తప్ప ఇతరాత్ర పె రుగుదల ఉండదన్నారు. రెండు వర్గాలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. శివ కమిషన్ ప్రతిపాదనలను పెన్షనర్లందరికీ ఒకేలా అమలు చేయాలని, 8వ వేతన సంఘా న్ని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్లు కె.భాస్కరరావు, బీఎస్ఎన్ఎల్ తరపున ఆర్ఎస్ ఎన్ మూర్తి, కె.సన్యాసిరావు, ఏవీవీ సత్యనారాయణ, పోస్టల్ తరపున డి.తిరుపతిరావు, ఎంవీ రత్నం, సీహెచ్ ధర్మరాజు, ఎస్ ఎన్‌పీఏడబ్ల్యూఏ నుంచి ఎస్ఎస్ఎన్ రెడ్డి, కేవస్ ఎన్ రాజు, చిక్కాల వెంకటరావు పాల్గొన్నారు.

## అపరిచితులతో చాటింగ్ చేయొద్దు: డీఎస్పీ

**బిక్కవోలు, నవభూమి:–**సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, స్నాప్చాట్, స్కైప్‌లో అపరిచితులతో చాటింగ్ చేయవద్దని ఈస్ట్‌జోన్ డీఎస్పీ బి.విద్య పేర్కొన్నారు. బిక్కవోలులోని శ్రీప్రజ్ఞా కళాశాల, ఊలపల్లి అంగన్వాడీ కేంద్రంలో సైబర్ నేరాలు, గంజాయి, మహిళల భద్రతపై డీఎస్పీ బి.విద్య, జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహిళలు, బాలికల రక్షణకు మహిళా చట్టాల ద్వారా కల్పిస్తున్న హక్కులు, స్వీయ రక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనవసర లింక్‌లు, అప్లికేషన్లను క్లిక్ చేయడం వల్ల కలిగే అనర్థాల వివరించారు. ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ మాట్లాడుతూ గంజాయి, చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని, అటువంటి నేరస్తుల కదలికల గూర్చి సమాచారం ఇవ్వాలన్నారు. ఓటీపీ ఫ్రాడ్, ఏటీఎం కార్డు క్లోనింగ్ ఫ్రాడ్లపై అప్రమత్తంగా వుండాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ నేరస్తుల వద్దకు చేరకుండా ఎలా భద్రపరచుకోవాలో అనే అంశంపై మెళకువలను సైబర్ పోలీసులు నేర్పించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1960 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. జిల్లా సైబర్ ల్యాబ్ సిబ్బంది వైవీ. సురేష్, పి.దుర్గాప్రసాద్, డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

